TELTEL/12233

మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 26 మంగళవారం, నవంబర్ 19 2024, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# ఇద్దరు గుజరాతీలను నమ్ముకుంటే జరిగేది అదే...

- తెలంగాణలో అన్ని గ్యారెంటీలు అమలు చేస్తున్నాం
- ఇక్కడా కాంగ్రెస్ కూటమి గెలిస్తే పథకాల అమలు
- పుణెలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి



**పుణె,నవంబర్18:** ఇద్దరు గుజరాతీలు దేశంలోనే రెండో అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రను దోచుకునేందుకు ప్లాన్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 11 ఏండ్లలో మహారాష్ట్రకు మోదీ సర్కారు చేసిందేమీ లేదని అన్నారు. ఒకప్పుడు అంబానీ, అదాని కోసం పనిచేసేవారని, ఇప్పుడు కేవలం అదానీ కోసమే పనిచేస్తున్నారంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లలో గ్యారెంటీలన్నీ అమలు చేశామని పునరుద్ఘాటించారు. మహారాష్ట్ర ప్రచారంలో భాగంగా పుణెలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ ఆర్థిక రాజధాని ముంబై అడ్డాగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ.. కోవర్ట్ ఆపరేషన్ తో మహారాష్ట్రను విద్రోహుల అడ్డాగా మార్చారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్ వస్తే తాను సచివాలయంలో కూర్చోబెట్టి ప్రతి విషయాన్ని గణాంకాలతో సహా వివరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తప్పని నిరూపిస్తే క్షమాపణ కోరుతానని అన్నారు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని, తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని, శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌కు మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోదీకి గులాంగా మారారని ఆరోపించారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులామయ్యారన్నారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. 12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఇది ఎన్నిక కాదని, ధర్మయుద్ధమని అన్నారు. ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ వాట్సాప్ యూనివర్సిటీలో బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదని అన్నారు. మహారాష్ట్ర ప్రజలు కూడా కాంగ్రెస్ ను ఆదరిస్తారనే సంపూర్ణ విశ్వాసం తనకు ఉందని చెప్పారు.
తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని

మిగతా 2లో...



# మా భూములను వదిలేయాలి

- మా భూములు ఇచ్చేది లేదు
- ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?
- భూములు పోయాక మేం ఎలా బ్రతకాలి?
- మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం
- లగచర్ల బాధితుల ఆవేదన
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

**న్యూఢిల్లీ,నవంబర్18:** తమ భూములను వదిలేయాలని సీఎం రేవంత్ రెడ్డిని లగచర్ల ఫార్మా కంపెనీ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఉన్న భూమి మొత్తం తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని.. పోలీసులు ఎప్పుడు వచ్చి ఏం చేస్తారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం

మిగతా 2లో...

# మూసీ పునరుజ్జీవం వద్దని కెసిఆర్ చెప్పగలరా

- అలా చెబితే...
- వెంటనే పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కెటిఆర్ అనుచరులే పక్కా ప్లాన్ చేశారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో

## హామీల అమలులో రేవంత్‌రెడ్డి డకౌట్ : హరీశ‌రావు



**హైదరాబాద్, నవంబర్ 18 :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పేదోళ్ల ఇండ్లు కూలగొట్టడమే రేవంత్ హిట్ వికెట్ అని పేర్కొన్నారు.

## కెసిఆర్ బాటలోనే అప్పులు చేస్తున్న రేవంత్

- మరోమారు మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్18:** కేసీఆర్, రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో నైతిక విలువలు వదిలేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని

మిగతా 2లో...



# టిటిడి బోర్డు సంచలన నిర్ణయం

- శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- పర్యాటక శాఖ ద్వారా దర్శనం టిక్కెట్లు కూడా రద్దు
- ప్రతినెలా మంగళవారం తిరుపతి స్థానికులకు ధర్శనం
- తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా నిషేధం
- ప్రైవేట్ బ్యాంకుల నుంచి ఖాతాల ఉపసంహరణ
- టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల సరెండర్
- ప్రసాదాల్లో నెయ్యి నాణ్యత పర్యవేక్షణకు కమిటీ
- వివరాలు వెల్లడించిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి

**తిరుమల,నవంబర్18:** టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. పర్యాటకం ద్వారా దర్శన టికెట్లను కేటాయించే పద్ధతిని కూడా పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకించింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు

మిగతా 2లో...



## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి

వివరాలు 2లో



# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

- 50 రోజుల్లో రుణ మాఫీ చేశాం
- రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వెసం
- ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు
- పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు
- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు
- 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు
- రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ?
- రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

- సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



**న్యూఢిల్లీ,నవంబర్18:** మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవ హక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల

మిగతా 2లో...

# ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

- జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?
- పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన
- బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీకే అరుణ, ఈటల రాజేందర్



**హైదరాబాద్, నవంబర్ 18:** ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల

మిగతా 2లో...

## సంపాదకీయం

# జనాభా పెరుగుదలతో వనరుల కొరత !

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్దుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి.

# ఇద్దరు గుజరాతీలను నమ్మకుంటే జరిగేది అదే

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణెళిలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు.16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు? అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం? ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం? 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది..

(మొదటి పేజీ తరువాయి)

## మా భూములను వదిలేయాలి

చేశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా చాలా ధర్నాలు చేస్తున్నామి లగచర్ల బాధితులు తెలిపారు. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు.. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యూరిటీ లేకుండా వచ్చారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారని చెప్పారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి తమపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు కట్టి, ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారని కన్నీళ్లు పెట్టుకున్నారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారని.. మిగిలిన మగవాళ్లు ఊరు వదిలి పారిపోయారని తెలిపారు.మా భూములు ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వమని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. తమ భూములను వదిలేయాలని.. తమ వారిని వదిలేయాలని కోరారు. తమకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు.

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్‌ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు.

## హామీల అమలులో రేవంత్‌రెడ్డి డకౌట్

తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గెలిచిన టీం కాదు, ఓడిపోయిన టీం కూడా బాగా ఆడారు. గెలుపోటములు చాలా సహజం. భవిష్యత్తులో గెలుపు కోసం పోరాటం చేయాలి. ఆరు గ్యారెంటీలు బంద్ పెట్టి మూసీ దుకాణం మొదలు పెట్టిండు రేవంత్ రెడ్డి. 31 ఎస్టీపీలు, రూ. 3800 కోట్లతో మూసీ అభివృద్ధిని కేసీఆర్ ప్రారంభించాడు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను రూ. 1100 కోట్లతో మూసీలో పోయాలని ప్లాన్ చేశారు. మూసీ శుద్ధి చేయాలంటే గోదావరి నీళ్లు తేవాలి. అంతేగాని గరీబోళ్ల ఇల్లు కూలగొట్టడం కాదు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అంటే బీఆర్ఎస్ ఊరుకోదు అని హరీశ్‌రావు హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అన్నడు మోసం చేసిండు. పింఛన్లు, విద్య భరోసా కార్డు, ఉద్యోగాలు ఏవీ లేవు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

**హైదరాబాద్,నవంబర్18:** టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

## టిటిడి బోర్డు సంచనలన నిర్ణయం

2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తితిదే నిర్ణయించింది. తితిదేలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ మేరకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని నిర్ణయించారు. సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. శ్రీనివాస సేతు పైవంతెన కు గరుడ వారధిగా నామకరణం చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్ యార్డు లోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామి అన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుం టామని కూడా తెలిపారు. ప్రైవేటు బ్యాంకుల్లో నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదలాయిస్తామని, శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తాం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిం చినట్లు వెల్లడించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటన జారీ చేశారు.తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించినట్లు బి.ఆర్. నాయుడు వెల్లడించారు. అలాగే తిరుమల పరిసర ప్రాంతాల్లో రాజకీయాలు మాట్లాడడంపై నిషేధం విధించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మని టీటీడీ అకౌంట్‌లోనే జమ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. స్వామివారికి చెందిన నగదును ప్రైవేట్ బ్యాంకు డిపాజిట్లు నుంచి ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేసేలా టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది.

## కెసిఆర్ బాటలోనే అప్పులు చేస్తున్న రేవంత్

వ్యాఖ్యానిం చారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్లమేర అప్పులు చేస్తే...రేవంత్ రెడ్డి ఏకంగా అప్పుల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని కిషన్‌రెడ్డి మరోమారు విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం ఎలా ఉందో.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా అలాగే ఉందన్నారు. అదే రకమైన అవినీతి, గాలి మాటలు విని ప్రజలు విసిగి పోతున్నారన్నారు. రైతు భరోసా, రుణమాఫీ లేదు. పింఛన్లు పెంచుతామన్నారు.. ఒక్క రూపాయి పెంచలేదు, కొత్త పింఛన్లు ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. హామీలన్నీ ఆయన గాలికొదిలేశారు. పైగా మహారాష్ట్రలో నిర్వహిస్తున్న ప్రచారంలో తెలంగాణ సస్యశ్యామలం అయిందంటూ మాట్లాడుతున్నారు. ఇంతకంటే అబద్ధాలు ఉంటాయా? కాంగ్రెస్, భారాస తమ వైఫల్యాలు కప్పిపుచ్చు కునేందుకు ప్రయత్నిస్తున్నాయి.దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి భ్రష్టు పట్టించిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని భాజపా పోలింగ్ బూత్ కమిటీల నియామకం చేపట్టాలి.

## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పార న్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీ సులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు.

## మూసీ పునరుజ్జీవం వద్దని కెసిఆర్ చెప్పగలరా

**అలా చెబితే...వెంటనే పనులు ఆపేస్తాం - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్18:** మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చు చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్దరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం డ్రామాలు ఆడతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బిఆర్‌ఎస్‌లో ఉన్నారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్‌ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు.ఓఆర్‌ఆర్ వల్లే ఆర్‌ఆర్‌ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది.

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

**50 రోజుల్లో రుణ మాఫీ చేశాం**

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**

**పుణే,నవంబర్18:** తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు.16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ౌ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ౌ% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం%ౌ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం.

## ఆషా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందించిన మట్టా రాగమయి దయానంద్ దంపతుల కుమార్తె లు " విపంచి, విరాజీ....



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 18.**
ఖమ్మం జిల్లా 18-11-24(సోమవారం )- సత్తుపల్లి పట్టణం - జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ క్రీడా ప్రాంగణంలో లో ఆషా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జెవిఆర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ప్రారంభమైన ఆషా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం 18-11-24 సోమవారం నాడు సత్తుపల్లి %ఒచీదీ% టీమ్ మరియు మణుగూరు మజ్జు టీమ్ ఫైనల్ లో తలపడగా ఆషా క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలు గా నిలిచిన మణుగూరు మజ్జు టీమ్ కు మొదటి బహుమతి 50,000 రూపాయలు, కప్ మరియు రన్నరప్ గా నిలిచిన %ఒచీదీ% టీమ్ కు 30,000 రూపాయలు, కప్ బహుమతులు అందించారు మట్టా దంపతుల కుమార్తె లు విపంచి, విరాజీ ( మిన్నీ,మిక్కి ).... ఆషా టోర్నమెంట్ లో పాల్గొన్న 16 జట్లకు మరియు విజేతలకు మరియు టోర్నమెంట్ నిర్వాహకులకు మరియు మట్టా యువసేన టీమ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు... ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ సేవా కార్యక్రమాలు మరియు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు మట్టా దంపతుల కుమార్తె లు విపంచి, విరాజీ.... టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల కు మ్యాన్ అఫ్ ది మ్యాచ్, మ్యాన్ అఫ్ ది సీరీస్, బెస్ట్ ఫిల్డర్ లకు బహుమతులు అందించారు సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తెల్లబోయిన కిరణ్,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు,మట్టా యువసేన నాయకులు పాల్గొన్నారు....

# ముందస్తుగా గిరిజన నాయకులు అరెస్టు



**నేరేడుచర్ల, నవంబర్ 18 (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** లగచర్లలో గిరిజన రైతులు పై జరిగిన దాడి ఘటనలో ఎస్టి కమిషన్ సభ్యులు విచారణ కు వస్తున్న నేపథ్యంలో సోమవారం ముందస్తుగా నేరేడుచర్ల పోలీసులు గిరిజన నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా
బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షుడు లవుడ్యా శ్రీను నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ లతో గిరిజన రైతుల భూములు లాక్కు%శీ%టే ప్రభుత్వ పతనం తప్పదన్నారు. అరెస్ట్ అయిన వారిలో గిరిజన నాయకులు శ్రీను నాయక్, పాండు నాయక్, తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి



**మెదక్ జిల్లా మన ప్రజా ప్రతినిధి జీ నర్సింలు :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం....మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బైండ్ల జశ్వంత్ (19) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం రాత్రి సమయంలో ఇదే గ్రామానికి చెందిన స్నేహితుడు ఉమామహేశ్వర్ తో కలసి ద్విచక్ర వాహనంపై పాపన్నపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా యూసుఫ్ పేట గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు.దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి 108లో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రికి చేరగానే అర్ధరాత్రి సమయంలో జశ్వంత్ మృతి చెందాడు.ఉమామహేశ్వర్ ను మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు.మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి

**-ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన**
**-జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్**





**మెదక్ జిల్లా మనప్రజా ప్రతినిధి జి నర్సింలు :** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసిన లగచర్ల బాధితులు

**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల ఫార్మా కంపెనీ బాధిత రైతు కుటుంబాల పోరాటం కొనసాగు తోంది. నిన్న ఢిల్లీకి చేరుకున్న బాధి తులు.. సోమవారం ఉదయం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిశారు.లగచర్లలో అర్ధరాత్రి సమయంలో తమపై పోలీసులు జరిపిన దాడి గురించి జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు బాధితులు వివరించారు. పార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తే తమ వారిని అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, లగచర్ల బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలబడింది.

# కనకదాసు 537 జయంతి ఘనంగా



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం.,** యావద్భారత దేశం జరుపుకోవాల్సిన పర్వ దినం కనకదాసు జయంతి : కె. నారాయణ తిరుపతి జిల్లా కురుబ సంఘం మరియు తిరుపతి జిల్లా బీసీ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో కనకదాసు గారి 537 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా కురుబ సంఘం ప్రతినిధి కె. నారాయణ మాట్లాడుతూ యావద్భారత దేశం గర్వించదగ్గ గొప్ప భక్తుడు, ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త కనకదాసు (1509-1609) . అతను రచించిన అనేక రచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు. 240 సంకీర్తనలు రచించి కర్ణాటక సంగీతాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. ఆధ్యాత్మికంగా అతని ఘనత చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఇలాంటి మహోన్నత వ్యక్తులకు సామాజిక వర్గం ముద్ర వేయరాదని, మానవజాతి మొత్తం గర్వించదగ్గ భక్తుడు కనకదాసు అని అన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇండ్లకోసం అర్జీలు









**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా..** గ్రామ సచివాలయం వద్ద నిరుపేద కుటుంబాలకు ఇండ్లకోసం అర్జీలు సమర్పిస్తున్న సిపిఐ నాయకులు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం. పెద్ద పాండురు, చిన్న పాండూరు, కంబాకం సచివాలయం వద్ద సిపిఐ పార్టీ ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ధర్నా వ్యక్తిగత అర్జీలు సమర్పణ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని అక్క గృహాలు కట్టించాలని పక్కా గృహాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని నివాసానికి యోగ్యమైన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రోడ్లు డ్రైనేజీ కాలవలు కరెంటు తదితర ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. కంబాకం పంచాయతీలోని రాంరెడ్డి పాలెం గిరిజన కాలనీలో ఉన్న గిరిజనులకు నివేశ స్థలాలు ఆధార్ కార్డులు ఓటర్ కార్డులు రేషన్ కార్డులు లేవని ప్రభుత్వాలు మారుతున్న ఈ గిరిజనులు భర్తకు ఏమాత్రం మార్పు లేదని ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు వీరికి అందడం లేదని కంబాకం శశివాలయం అధికారులు వెంటనే ఈ గిరిజన కాలనీని సందర్శించి సర్వే నిర్వహించి గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముని చంద్ర నాపా కృష్ణమూర్తి కృష్ణమూర్తి గిరిజన సంఘం నాయకులు నాగరాజు రమేష్ తుపాకుల రాజమ్మ గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
చిన్న పాండురు మరియు పెద్ద పాండురు గ్రామ సచివాలయాల వద్ద జరిగిన ధర్నా వ్యక్తిగతర్జీలు సమర్పణ కార్యక్రమంలోసిపిఐ నాయకులు మురళి నాగార్జున రైతు సంఘం నాయకులు ధనుంజయులు పాల్గొని ప్రసంగించారు ఆయా గ్రామాల్లో ఇళ్ల స్థలాలు స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం1 వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొడ్డి సిద్దులయ్య బుర్ర చంద్రశేఖర్ సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్ పి బాల గురునాథం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# సువర్ణపురంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్





**మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక ఖమ్మం జిల్లా** పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించారు. అదేవిధంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ సందర్శించి దాన్యం, పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ముదిగొండ ఇన్స్‌పెక్టర్ మురలీ, నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి విజ్ఞప్తి



**మునగాల : (మన ప్రజాప్రతినిధి దినపత్రిక)**1925లో కాన్పూర్లో ఏర్పడ్డ సిపిఐ పార్టీ కి ఈ సంవత్సరంతో శత వసంతాలు పూర్తి చేసుకున్నదని అందువల్ల డిసెంబర్ 30 తేదీ నల్గొండ ఎన్జి కాలేజీలో జరగనున్న సిపిఐ శతవార్షికోత్సవ ప్రారంభ సభను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నాడు మునగాల మండలంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ... భారతదేశంలో బ్రిటి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోషలిస్టు కమ్యూనిస్టు భావాలని వ్యాప్తి చేస్తున్నారని 192 లో పెషవర్కర్ కేసు మరియు 1924 లో కాన్పూర్ లో వ్యవస్థాపక సభకు ముందే కాన్పూర్ కుట్ర కేసు బనాయించి నాటి నుండి పార్టీపై నిర్బంధాలు ఎన్నో కొనసాగాయని అన్నింటిని తట్టుకొని ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాటంలో నిజామాబాదు నిజాం నవాబును తరిమికొట్టి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని ఆయన గుర్తు చేశారు. భారతదేశ స్వతంత్ర పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు కార్మికుల కొరకు కార్మిక చట్టాలు ప్రైవేట్ రంగంలో బొగ్గు గనులు బ్యాంకులు, భీమారంగం ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయ కరణ కొరకు ఉద్యమాలు చేపట్టి సాధించడం లోనూ స్టీలు సిమెంటు దేశ రక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు చేయడంలో సిపిఐ పాత్ర మరువలేనిది అని ఆయన అన్నారు
సమావేశానికి మేకల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా.... సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మునగాల మండల సిపిఐ కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు యల్లావుల రాములు ఎస్.కె లతీఫ్ పోకల వెంకటేశ్వర్లు గుండు వెంకటేశ్వర్లు బూర వెంకటేశ్వర్లు దేవరం మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న కుమార్ యాదవ్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..** దుద్దెడ గ్రామంలో ఇరువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దుద్దెడ గ్రామానికి చెందిన నారోజు కుమారస్వామి 39 వేలు, పంజా జ్యోతి 37 వేల 500 రూపాయలు, జక్కుల స్రవంతి 16 వేలు, పల్లె బోయిన పద్మ 11 వేల 500 రూపాయలు, బూరుగుల సుజాత 11 వేల 500 రూపాయల చెక్కులను నూనె కుమార్ అందజేశారు. నూనె కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి హరీష్ రావు, స్థానిక సంస్థల ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కృషితో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూర్చేందుకు సహాయపడుతున్నామని అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యానికి ఏదైనా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే చికిత్సకు ముందు అయితే ఎల్ఓసి ద్వారా ఆర్థిక నిధులు సమకూర్చేందుకు అవకాశం ఉందని, ఒకవేళ చికిత్స జరిగిన తర్వాత అయితే సీఎంఆర్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉన్నదని ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బారాస దుద్దెడ గ్రామ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, నాయకులు మగ్గం, సురేందర్, నవీన్ చందు, రాజు, రాకేష్, జక్కుల శ్రీశైలం యాదవ్, ఆంజనేయులు, భాను పాల్గొన్నారు.

# మాటలు,ఆలోచన పొదుపు లేనివాడు దేశద్రోహితో సమానం

**తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి**
**అండర్ 14 వాలీబాల్ బాలుర విజేత ఖమ్మం,బాలికల విభాగంలో నిజామాబాద్**





**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్18,** గత మూడు రోజుల నుంచి మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల గ్రౌండ్లో జరుగుతున్న అండర్ 14 బాల, బాలికల పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుండి పది బాలికల జట్లు పది బాలుర జట్లు పాల్గొనగా అత్యంత ప్రతిభ చూపి బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా జట్టు మొదటి స్థానం సాధించగా రంగారెడ్డి జిల్లా రెండవ స్థానం, వరంగల్ జిల్లా మూడో స్థానం సాధించింది.బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా మొదటి స్థానం సాధించగా,మెదక్ బాలికల జట్టు రెండవ స్థానం, ఆదిలాబాద్ జిల్లా జట్టు మూడో స్థానం సాధించింది.ఉమ్మడి పది జిల్లాల నుండి 120 మంది బాలికలు 120 మంది బాలురు పాల్గొనగా 16 మంది రిఫరీలు.అలాగే వివిధ జిల్లాల నుండి కోచ్ మేనేజర్లుగా 46 పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ మాటలు ఆలోచన పొదుపు లేనివాడు దేశాద్రోహితో సమానమని క్రీడా పోటీల్లో గెలుపోవటంలో సహజమని గెలిచినవారు పొంగిపోవద్దని ఓడినవారు కృంగిపోవద్దని, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యస్. జి.ఎఫ్ సెక్రటరీ రమేష్, చేగుంట యం.ఆర్.ఓ నారాయణ,మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పరంజ్యోతి,స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, జిల్లా పి.ఈ.టి ల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు,మాజీ యస్.జి.ఎఫ్ కార్యదర్శి కిషోర్,అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్,ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,రాష్ట్ర వాలీబాల్ రిఫరీస్ బోర్డు కన్వీనర్ రవీందర్ రెడ్డి,రాష్ట్ర వాలీబాల్ అబ్జర్వర్లు సాయినాథ్,శ్రీనివాస్,వివిధ జిల్లాల నుండి వచ్చిన పి.డి లు పి.ఈ.టీలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా వ్యాపారం చేయాలి:- మల్లూరు! శ్రామిక్ పండ్ల దుకాణం ప్రారంభం చేసిన సీపీఎం నేత కొలికపోగు





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 18.** సత్తుపల్లి,నవంబర్,18,మన ప్రజాప్రతినిధి న్యూస్:- ప్రజలకు నాణ్యమైన పండ్లు అమ్ముతూ నిజాయతీగా వ్యాపారం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ అన్నారు.పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయం ఎదుట యువకుడు,నిరుద్యోగి ఆరెంపుల హరిబాబు ఏర్పాటు చేసిన శ్రామిక్ పండ్ల వ్యాపార దుకాణ ప్రారంభ సభలో పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ కష్టపడి ఉన్నత చదువులు చదివినా పాలకులు కొలువులు ఇవ్వకపోతే నిరుద్యోగం అడ్డు కాకూడదని చిరు వ్యాపారం చేయడం మంచిదే అయినప్పటికీ దేశ అభివృద్ధికి దోహద పడే యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు.ముందుగా సీపీఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు పండ్ల వ్యాపార బండిని ఎర్ర రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.నిజాయతీగా నిరుద్యోగి చేసే చిరు వ్యాపారాన్ని అందరు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో:- సీఐటీయూ అనుబంధ ఆర్టీసి ఎస్. డబ్ల్యు.ఎఫ్.నేత కృష్ణారెడ్డి,జంగం కిరణ్,రాయల పుల్లారావు, పర్సా వెంకటేశ్వరరావు, ఆలీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవాలు

**-మెదక్ 17 నవంబర్ 2024 మెదక్ పట్టణంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు-2024 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**





**మెదక్ జిల్లా//మనప్రజా ప్రతినిధి//జీ నర్సింలు** ప్రజా పాలన విజయోత్సవాలు 2024 సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాలు మెదక్ పట్టణంలో హెచ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు రేపు సాయంత్రం 05 గంటలకు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా 06 గ్యారెంటీల పథకాల అమలు సంబంధించి 80 మంది కళాకారులచే ఆట పాటలు కళా రూపంలో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల సమగ్ర సమాచారం ముఖ్య అతిథుల ప్రసంగం ఉంటుందన్నారు.స్థానిక మంత్రులు శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కాగలరని ఆయన కోరారు.

# ఫార్మా కంపెనీపై ఎందుకంత ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ డీకే అరుణ

**హైదరాబాద్ :** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీకి స్థలం ఇవ్వని గ్రామస్తులపై దాడి ఘటనను బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు.లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు.



బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు.

సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

# కూలీ డబ్బుల విషయంలో గొడవ..
## కర్రతో మేస్త్రిని కొట్టి చంపిన కూలి!



**హైదరాబాద్ :** మెదక్‌లో దారుణ హత్య జరిగింది. కూలీ డబ్బుల విషయంలో గొడవ జరిగింది. ఈ గొడవలో కూలి కోపంతో కర్రతో మేస్త్రి తలపై బలంగా కొట్టాడు. తలకు బలమైన గాయం కావడంతో మేస్త్రి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మెదక్ జిల్లా కాళ్లకల్ గ్రామంలో ఈ ఘటన జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ రాష్ట్రానికి చెందిన ప్రమోద్ పాశ్వాన్ (42) తాపీమేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన నరేష్ కాళ్లకల్‌లో నూతన ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. ఆ ఇంటి నిర్మాణ పనులను గత ఆరు నెలలుగా ప్రమోద్ పాశ్వాన్ కూలీలతో కలిసి చేస్తున్నాడు. పాశ్వాన్ కింద హరియాణాకు చెందిన బిట్టు, అతని భార్య కూలీలుగా పనిచేస్తున్నారు. కొద్ది రోజులుగా బిట్టు నిర్మాణంలో ఉన్న ఇంట్లోనే భార్యాపిల్లలతో కలిసి ఉంటున్నాడు.ఈ క్రమంలో మేస్త్రి పాశ్వాన్, బిట్టు ఆదివారం రాత్రి మద్యం తాగడానికి వెళ్లారు. అక్కడ మద్యం తాగాక కూలీ డబ్బుల విషయంలో మేస్త్రికి బిట్టుకి మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన బిట్టు కర్రతో మేస్త్రి పాశ్వాన్ తలపై బలంగా కొట్టాడు. అతని తలకు బలమైన గాయం కావడంతో మేస్త్రి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తూప్రాన్ సీఐ రంగకృష్ణ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇంటి యజమాని నరేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఆర్థిక ఇబ్బందులతో..ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన ఓ రైతు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రాయపోల్‌కు చెందిన ఉప్పగళ్ల రాములు (50) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య పోశవ్వ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.రాములు పెట్టుబడుల కోసం అప్పులు తెచ్చి పంట వేశాడు. ఆ పంట సరిగ్గా పండకపోవడంతో అప్పులు అలాగే ఉన్నాయి. కొడుకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రి ఖర్చుల కోసం మళ్లీ అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం కనపడక తీవ్ర మనోవేదనకు గురయ్యేవాడు. ఆదివారం ఉదయం రాములు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

# వేములవాడ రాజన్న భక్తులకు శుభవార్త.. రూ.127.65 కోట్లు మంజూరు

**హైదరాబాద్ :**వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు.. రూ.127.65 కోట్లు మంజూరు చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాల కల్పనకు రూ.76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణ కోసం రూ.47.85 కోట్లు, మూలవాగులోని బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సీఎం పర్యటన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20న రాజన్న సిరిసిల్ల జిలా ్లలో పర్యటించనున్నారు. సీఎం పర్యటనకు ముందే ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సీఎం షెడ్యూల్ ఖరారు కావడ ంతో అధికారులు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఏర్పాట్లలో నిమ గ్నమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల, వేములవాడలో పర్యటించి ఏర్పాట్లపై



సమీక్షించారు.రాజన్న ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. సీఎం సందర్శించే ఛైర్మన్ గెస్ట్ హౌజ్, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసే ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సమావేశం జరిగే హాల్‌లో విద్యుత్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేవంత్ రెడ్డి పర్యటించే ఎన్టీఆర్ అతిథి గృహంలో మార్పులు చేయాల్సిన అంశాలపై సూచనలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మొదట సిరిసిల్లలోని కలెక్టరేట్ సమీపంలోని ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, కొన్నేళ్లుగా బ్రిడ్జి నుండి దేవాలయం వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు శ్రీకారం చుడతారు.వేములవాడ దేవ స్థానం అభివృద్ధి కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించింది. ఇటీవలే ఆలయ విస్తరణ కోసం శృంగేరి పీఠా ధిపతి అనుమతుల కోసం ఆలయ అధికారులు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెళ్లి వచ్చారు. ఆలయంలో నిత్య నివేదనశాల, అభిషేక మంటపానికి శంకుస్థాపన చేయనున్నారు. బ్రిడ్జి నుండి దేవాలయం వరకు 80 ఫీట్ల రోడ్ల వెడల్పు కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.

# హైదరాబాద్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌లో అప్రంటీస్, 300 ఖాళీలు, దరఖాస్తు చేయండి ఇలా..




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ అందించేందుకు నోటిఫికేషన్ వెలువడింది. మొత్తం 300ఖాళీలను ఈ నోటిఫికేషన్ ద్వారా శిక్షణ కల్పిస్తారు. శిక్షణా కాలంలో రూ.8050 భృతిని అందిస్తారు. పదవ తరగతి తర్వాత ఐటీఐలో పాస్ అయిన అభ్యర్థులు అప్రంటీస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.మొత్తం 300ఖాళీలు...అప్రంటీస్‌లో భాగంగా ఐటీఐ ఫిట్టర్ ఖాళీలు 95, టర్నర్ 22, ఎలక్ట్రిషియన్ 30, మెషినిస్ట్ 17, కెమికల్ ప్లాంట్ ఆపరేటర్ 7, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్స్ 11,ఎలక్ట్రానిక్స్ మెకానిక్స్ 18, లేబొరేటరీ అసిస్టెంట్ 10, మోటర్ మెకానిక్స్ 3 అప్రంటీస్ డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్ 2 ఖాళీలు ఉన్నాయి.
కంప్యూటర్ ప్రోగ్రామర్ అండ్ అసిస్టెంట్, 47, డీజిల్ మెకానిక్ 4, కార్పెంటర్ 4, ప్లంబర్ 4, వెల్డర్ 24, స్టెనోగ్రాఫర్ 2 పోస్టులు భర్తీ చేస్తారు. చివరి ఆరు క్యాటగిరీలకుప్రతి నెల రూ.7700 వేతనం చెల్లిస్తారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలను బట్టి పోస్టుల సంఖ్యను పెంచడం లేదా తగ్గించడం చేస్తారు. అభ్యర్థులు హైదరాబాద్‌లోని న్యూ క్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఎస్టాబ్లిష్‌మెంట్ కోడ్ 11153600013కు దరఖాస్తు చేయాల్సి ఉటుంది.దరఖాస్తు గడువు..దరఖాస్తు చేయడానికి చివరి తేదీ నవంబర్ 25గా పేర్కొన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అప్రంటీస్ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎలక్ట్రిషియన్ మినహా మిగిలిన పోస్టులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. పదో తరగతి, ఐటీఐలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులకు మెయిల్ ద్వారా సమాచారం అందిస్తారు. ఇది పూర్తిగా అప్రంటీస్ కోసమే నిర్దేశించిన కార్యక్రమం.
దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18ఏళ్ల వయసు పూర్తై ఉండాలి. గరిష్టంగా 25ఏళ్ల వయసు, ఓబీసీ అభ్యర్థులకు 28ఏళ్లు, ఎస్సీ, ఎస్టీకు 30ఏళ్ల వరకు అనుమతిస్తారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు నేషనల్ అప్రంటీస్ ప్రమోషన్ స్కీమ్‌లో రిజిస్టర్ చేసుకుని ఉండాలి. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు ఉన్న వారిని ఈ అప్రంటీస్‌కు అనుమతించరు.ఈ పత్రాలు అవసరం..ఎంపికైన అభ్యర్థులకు క్వార్టర్ సదుపాయాన్ని కల్పిస్తారు. ఎం పికైన అభ్యర్థులు తమ ఆధార్ కార్డులు నుంచి ఉంటుంది.

# సిమెంట్ రోడ్డు నిర్మించాలని కోరుతున్న ప్రజలు




**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం..** ఏర్పేడు మండలంలోని పాతవీ రాపురం గ్రామపంచాయతీలో చిన్నపాటి వర్షానికే గ్రామపంచాయతీ కార్యాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట సిమెంట్ రోడ్డు మీద వర్షపు నీరు చెరువుల తలపిస్తున్నది. ఈ వర్షపు నీరు నిల్వ ఉన్న సిమెంట్ రోడ్డు నుండి స్కూలుకు వెళ్లే పిల్లలు, సచివాలయం కి వెళ్లే ప్రజలు వర్షాకాలంలో ప్రతినిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది పిల్లలు మరియు వృద్ధులు నీరు నిల్వ ఉండడం వలన కాలుజారి మురికి నీళ్లలో పడిన సందర్భాలు అనేకమని ఈ సమస్యపై నాయకులు, అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎలక్షన్ టైం లో నాయకులు మాట ఇచ్చి తీరా గెలిచాక పట్టించుకోనే నాధుడే లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి నీరు నిల్వ లేకుండా మళ్లీ సిమెంట్ రోడ్డు నిర్మించాలని అధికారులను మరియు నాయకులను కోరుచున్నామని తెలిపారు. రేణిగుంట ఏర్పేడు మండలాల సిపిఎం పార్టీ కన్వీనర్ హరినాథ్ మరియు ఏర్పేడు సిపిఎం పార్టీ సెక్రటరీ రంగయ్య లు పరిశీలించి నీరు నిల్వ ఉండడం వలన గ్రామస్తులు, స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విష జ్వరాల పాలవుతున్నారని వెంటనే అధికారులు స్పంద

# ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సార్వత్రిక బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు



**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి,** 18-11-2024 వ తేదిన ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లో భాగంగా సార్వత్రిక బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తి మండలం లో వేలంపాడు మరియు వాంపల్లి జడ్పీ హైస్కూల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్నటువంటి బాల్య వివాహాలు మరియు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కావలసినటువంటి అవగాహన పిల్లలకి కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు మరియు బాల కార్మికుల వ్యవస్థపై పిల్లలకు నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలలో ప్రతిభను కనబరచిన వారికి ప్రగతి సంస్థ తరఫున బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ చార్మెన్స్ మహిళా పోలీస్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ సర్పంచ్ మరియు ప్రగతి సంస్థ తిరుపతి జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజారెడ్డి, మండల కోఆర్డినేటర్ రామచంద్ర, సోషల్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ మధు కుమార్, మల్లికార్జున, వెంకటరత్నం పాల్గొన్నారు.

# ర్యాగింగ్ పేరిట మూడు గంటలు నిల్చోబెట్టిన సీనియర్లు.. వైద్య విద్యార్థి మృతి

**హైదరాబాద్ :**గుజరాత్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సీనియర్ల ర్యాగింగ్ ఓ వైద్య విద్యారి బలయ్యాడు. పటాన్‌లోని ధర్పూ ర్‌లో గల జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఈ ఘటన చోటు చేసు కుంది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అనిల్ మథానియా అనే విద్యార్థి జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, శనివారం రాత్రి ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో సీరియర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ర్యాగింగ్‌లో భాగంగా అనిల్‌ను సీనియర్లు దాదాపు మూడు గంటల పాటు నిలబెట్టారు. దీంతో అనిల్ ఒక్కసారిగా అపస్మారకస్థితిలోకి చేరుకుని కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెంటనే అతిన్ని ఆసుపత్రికి తరలించినా ఫలితం లేదు. చికిత్స పొందుతూ అనిల్ ప్రాణాలు కోల్పోయాడు.ఘటన అనంతరం సీనియర్ విద్యార్థుల ర్యాగి ంగ్ వల్లే అనిల్ మరణించాడంటూ అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. భవిష్యత్తులో ఇలా ంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ర్యాగి ంగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై మేనేజ్‌మెంట్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సదరు విద్యార్థులను హాస్టల్, కళాశాల నుంచి సస్పెండ్ చేసినట్లు మెడికల్ వైద్య కళాశాల అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై ఈ చర్యలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి చేపట్టారు.

# అంబులెన్స్‌కు దారివ్వని వ్యక్తి.. రూ.2.5 లక్షల జరిమానా

**హైదరాబాద్ :**రోడ్డుపై సైరన్ మోగిస్తూ అంబులెన్స్ వెళ్తుందంటే ఎవరో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని అర్థం. అందుకే అంబులెన్స్ సౌండ్ వినిపించగానే ఎంతటివారైనా సరే వెంటనే తమ వాహనాలను సైడ్‌కు తీసుకుంటారు. సినీ సెలబ్రిటీలైనా, రాజకీయ నేతలైనా.. చివరికి ప్రధాని, రాష్ట్రపతి అయినా సరే అంబులెన్స్ వెళ్లేందుకు దారి ఇస్తారు. అయితే, కొందరు ఆకతాయిలు ఇవేవీ పట్టించుకోరు.అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోగా.. అడ్డుగా వెళ్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు పోలీసులు షాక్ ఇచ్చారు. కారు నడిపిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా.. భారీ జరిమానా కూడా విధించారు. ఈ ఘటన కేరళ త్రిస్సూర్ నవంబర్ 7న చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని చలకుడిలోని పొన్నాని నుంచి త్రిస్సూర్ మెడికల్ కాలేజీకి అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. రోడ్డుపై అంబులెన్స్ వెళ్తుంటే అన్ని వాహనాలూ సైడ్‌కు వెళ్లాయి. అయితే, ఓ కారు మాత్రం అంబులెన్స్ ఎంతగా హారన్ కొడుతున్నా, కుయ్ కుయ్ అంటూ సౌండ్ చేస్తున్నా అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దాదాపు రెండు కిలోమీటర్ల వరకూ అంబులెన్స్ ఆ కారు వెనకాలే వెళ్లాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ వీడియో కేరళ పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు చర్యలకు ఉపక్రమించారు.వీడియో ఆధారంగా ఆ కారు ఎవరిదో గుర్తించారు. నేరుగా ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి.. అంబులెన్స్‌కు దారి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో అతడు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు వ్యక్తికి షాక్ ఇచ్చారు. దాదాపు రూ.2.5 లక్షల భారీ జరిమానా విధించారు. అంతేకాదు అతడి లైసెన్స్ కూడా రద్దు చేశారు.